## సెప్టెంబర్ 1న ధర్నాను విజయవంతం చేయాలి



ధర్నాను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న ఉపాధ్యాయులు

కర్మన్‌ఘాట్,ఆగస్టు 18 (ఆంధ్రప్రభ) : పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 తేదీన జరుగు మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సరూర్ నగర్ పిఆర్‌టియు మండల అధ్యక్ష కార్యదర్శులు మధుసూదన్ గౌడ్, వినయ్ కుమార్ తెలిపారు. పిఆర్‌టియు సరూర్నగర్ మండలంలో జరుగు ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ నందనవనంలోని మూసా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎల్బీనగర్లోని బహుదూర్ గూడ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పిలుపుమేరకు సెప్టెంబర్ 1న జరుగు మహాధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామల మహేందర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షులు రాఘవేంద్రరావు, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్, సత్యారావు, శ్రీధర్ రెడ్డి, సాగర్, శ్రీదేవి, వినోద, అరుణ్, ప్రభాకర్ రావు, విజయ్ కుమార్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కవిత లచ్చిరెడ్డి. అధ్యక్షుడు పి. శశికాంత్

ఎల్బీనగర్, ఆగస్టు 18 (ఆంధ్రప్రభ) : బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధి బృందావన్ మెడోస్ కాలనీలో 79వ ఇండిపెండెన్స్ డేను పురస్కరించుకొని క్రికెట్ ఆటల పోటీలు నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సతీమణి కవిత లచ్చిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సోమవారం పోటీలలో పాల్గొన్న 65 మంది చిన్నారులకు, మహిళలకు, పురుషులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కవిత లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. క్రీడల వల్ల శారీరక శ్రమ, ఆరోగ్యం, మానసిక ప్రశాంతత దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ పానుగుపాటి శశికాంత్, జగన్మోహన చారి, వేణు, భాషా, గోపాలకృష్ణ, రవితేజ, రాఘవేంద్ర, సందీప్, నారాయణ, జయచంద్ర, రాజనరసింహ, ప్రియ, మధుహరిష, శ్రావణి, అనూష, సౌజన్య, సాన్వి, అయ్యుశ్రు, రుత్విక్, కార్తికేయ, ఉజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రోత్సహించేందుకు కృషి

ఎల్బీనగర్, ఆగస్టు 18 (ఆంధ్రప్రభ) : మన్సూరాబాద్ డివిజన్, జడ్జెస్ కాలనీ ఫేస్-1లో నూతనంగా ఏర్పాటు చేసిన పికిల్ బాల్ ఫోర్జ్‌ను ముఖ్య అతిథులుగా హాజరైన జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, సోమవారం యాజమాన్యం పరిసర కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతకు మూలాధారమని, పిల్లలు, యువత, మహిళలు, వృద్ధులు అందరూ నూతన క్రీడాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాలనీల్లో పార్కులు, ఓపెన్ జిమ్‌లు, ఆట స్థలాల ఏర్పాటుకు కృషి చేశానని తెలిపారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించే ఈ వేదిక నిలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పికిల్ బాల్ ఫోర్జ్ యజమాని బి.మోనీష్ రెడ్డి, కాలనీవాసులు చంద్రశేఖర్, చీర్క నర్సిరెడ్డి, దామోదర్ గౌడ్, మోహన్ రెడ్డి, టంగుటూరి నాగరాజు, వెంకటరమణ, రాంగోపాల్, శ్రీశైలం యాదవ్, షణ్ముఖ చారి, వెంకట్ రెడ్డి, బిజెపి నాయకులు సాయిరాం గౌడ్, జయతేజ పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న కొప్పుల నరసింహారెడ్డి, నిర్వాహకులు బి.మోనీష్ రెడ్డి

## ఘనంగా నాగార్జున కాలనీ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం



ప్రమాణస్వీకారోత్సవంలో నాగార్జున కాలనీ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు

ఎల్బీనగర్, ఆగస్టు 18 (ఆంధ్రప్రభ) : వనస్థలిపురం డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. సోమవారం సంక్షేమ సంఘ భవనంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులుగా ఈ.చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వి.రామకృష్ణారెడ్డి, కోశాధికారిగా సామ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.లక్ష్మణ్, డి.చంద్రశేఖర్ రెడ్డి. జాయింట్ సెక్రెటరీలుగా జె సురేందర్ రెడ్డి, సి.సురేష్ కుమార్. కల్చరల్ సెక్రటరీలుగా ఏ.వేణుగోపాల్ రెడ్డి, ఎం.రమేష్, ఎల్.సాయికుమార్, సలహాదారులుగా జీ.నరసింహారెడ్డి, పి.రవి శ్రీనివాస్, ఎస్.బాలరాజు గౌడ్, కే.శ్రీనివాసులు, ఎన్.కేశవరెడ్డి, పి.కిరణ్ కుమార్, ఎం.కరుణాకర్ రెడ్డి, ఆర్.రుక్మారెడ్డి, డి.దయాకర చారి, ఆర్.సుబ్బారావు, కార్యవర్గ సభ్యులుగా టీ నికేతన్ రెడ్డి, బి.బుచ్చిరెడ్డి, ఎస్.రాజారావు, వై.జగన్, జి.హేమలత, బి.కృష్ణరావు, వి.చంద్రశేఖర్, సిహెచ్ బిక్షపురెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చంద్రారెడ్డి మాట్లాడుతూ.. కాలనీవాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. కాలనీ సంక్షేమ సభ్యుల సహకారంతో కాలనీ అభివృద్ధికి పాటుపడతానన్నారు. కాలనీ కమిటీ ఏకగ్రీవానికి సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సమస్యలు మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాం




ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

చాంద్రాయణ్‌గుట్ట, ఆగస్టు 18 (ఆంధ్రప్రభ) : స్థానిక ప్రజలు తమ తమ ప్రాంతాలలో ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పరిష్కరించేందుకై కృషి చేస్తామని చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం చాంద్రాయణ్‌గుట నర్కిపూల్‌బాగ్‌లోని జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా మలక్‌పేట్ సర్కిల్‌కి చెందిన ఇంజనీరింగ్ విభాగం నిర్మాణ పనులపై ఫిర్యాదు అందిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మలక్‌పేట్, సంతోష్ నగర్, చాంద్రాయణ్‌గుట్ట, చార్మినార్, ఫలక్‌నుమా, రాజేంద్రనగర్ సర్కిల్‌ల పరిధిల్లోని ప్రజలు స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జోనల్ జాయింట్ కమిషనర్ శంకర్ సింగ్, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ సీపీ మహ్మద్ అబ్దుల్ మాజీద్, ఎలక్ట్రికల్ ఈఈ సతీష్ రెడ్డితో పాటు మలేరియా విభాగం ఎస్ఈ నామాల శ్రీనివాస్ తదితర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


**GREATER HYDERABAD MUNICIPAL CORPORATION**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఎన్ఐటి నెం. 13/ఇఇసి-2/యుపిఎల్/జిహెచ్ఎంసి/2025-26 తేది: 13.08.2025

పనిపేరు: 4 పనుల కొరకు - "జిహెచ్ఎంసి, ఉప్పల్, డివిజన్ నెం.2, రామంతాపూర్, వార్డు నెం.9, శ్రీనగర్ కాలనీలో శ్రీనగర్ కాలనీ కమ్యూనిటీహాల్ నుండి కుర్మానగర్ కల్వర్ట్ వరకు సిసిరోడ్డు కొరకు పునరుద్ధరణ మరియు ఎస్‌డబ్ల్యూడి వేయుట. జిహెచ్ఎంసి, ఉప్పల్ సర్కిల్-2లో ఉప్పల్, వార్డు నెం.10 శాంతినగర్‌లో ఇంటి నెం. 2-3-98/9/48/ఏ నుండి మేఘన రెసిడెన్సీ వరకు సిసిరోడ్డు వేయుట (ఎస్‌సి కమ్యూనిటీ వ్యక్తులు మరియు సొసైటీలకు రిజర్వ్ చేయబడినది), ఉప్పల్ సర్కిల్-2 జిహెచ్ఎంసిలో వరంగల్ హైవే, వార్డు నెం.7, చిలుకానగర్ మరియు వార్డు నెం.10 ఉప్పల్ వద్ద వర్షపు నీరు హెూల్డింగ్ స్ట్రక్చర్‌కు సబ్‌స్టేషన్ మరియు మహంకాళీ గుడి నుండి బాలాజీ స్వీట్ షాపు వరకు సిసిరోడ్డు వేయుట ద్వారా నీటి నిల్వ తొలిగించుట. అంచనా మొత్తం: **రూ. 69.70 లక్షలు.** బిడ్లు స్వీకరించుటకు చివరి తేదీ & సమయం: **26.08.2025న మ.03.00 గం.లకు.** అధికారి పేరు & చిరునామా: కార్యనిర్వాహక ఇంజనీర్, ఉప్పల్ డివిజన్ నెం.2, జిహెచ్ఎంసి. తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ http://www.tender.telangana.gov.in వద్ద చూడగలరు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, సర్కిల్-2, ఉప్పల్, జిహెచ్ఎంసి.

DIPR Ro No.6611-PP/CL/Advt/1/2025-26, Dt. 18.08.2025



**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

సమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 28-08-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942516454 | ముప్వ రవి కిరణ్ |
| 2 | జూబ్లీహిల్స్ | 103942516250 | మహ్మద్ అక్రముద్దీన్ |
| 3 | జూబ్లీహిల్స్ | 103942516891 | కుప్పం కె కుమార్ |
| 4 | జూబ్లీహిల్స్ | 103942516890 | కుప్పం కె కుమార్ |
| 5 | జూబ్లీహిల్స్ | 103942516040 | కుప్పం కె కుమార్ |
| 6 | జూబ్లీహిల్స్ | 103942516619 | ర్యాల యాదవ్ |
| 7 | జూబ్లీహిల్స్ | 103942514659 | దుర్గా ప్రసాద్ ఆర్ చోడవరపు |
| 8 | జూబ్లీహిల్స్ | 103942515788 | కుంట్ల రాధిక |
| 9 | జూబ్లీహిల్స్ | 103942515153 | మేడిథ మనీష |
| 10 | జూబ్లీహిల్స్ | 103942516476 | గన్‌రెడ్డి ఎస్ రెడ్డి |
| 11 | జూబ్లీహిల్స్ | 103942516473 | ఓర్సుల సంతోష్ |
| 12 | జూబ్లీహిల్స్ | 103942513395 | బోయపల్లి సంతోష్ |
| 13 | జూబ్లీహిల్స్ | 103942515888 | గంగం ఆర్ రెడ్డి |
| 14 | జూబ్లీహిల్స్ | 103942517380 | గంగం ఆర్ రెడ్డి |
| 15 | జూబ్లీహిల్స్ | 103942513924 | జిడుగం స్వప్న |
| 16 | జూబ్లీహిల్స్ | 103942516616 | గ్యార్ల రాజ్ |
| 17 | జూబ్లీహిల్స్ | 103942516534 | కొతిండ్ల సునీత |
| 18 | జూబ్లీహిల్స్ | 103942514324 | ఇంటి రాజశేఖర్ |
| 19 | జూబ్లీహిల్స్ | 103942516612 | పందిరి కె కుమార్ |
| 20 | జూబ్లీహిల్స్ | 103942516613 | పందిరి కె కుమార్ |
| 21 | జూబ్లీహిల్స్ | 103942516729 | కోలవెన్ను ఎస్ గీత |
| 22 | జూబ్లీహిల్స్ | 103942516032 | బాసబోయిన అనూష |
| 23 | జూబ్లీహిల్స్ | 103942515901 | కొండా ఎన్ కుమార్ |
| 24 | జూబ్లీహిల్స్ | 103942516430 | రవనీత |
| 25 | జూబ్లీహిల్స్ | 103942516330 | తరుణ్ కె గోయంకా |
| 26 | జూబ్లీహిల్స్ | 103942516388 | కూరెల్ల సంధ్య |
| 27 | జూబ్లీహిల్స్ | 103942516444 | అడుపా సాహితీ |
| 28 | జూబ్లీహిల్స్ | 103942516603 | వారణాసి ఎస్ దేవి |
| 29 | జూబ్లీహిల్స్ | 103942516646 | కేరళ్ళ మాణయ్య |
| 30 | జూబ్లీహిల్స్ | 103942516749 | మాడిశెట్టి కార్తీక్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్